# డివిజన్‌లో పోలీసు అధికారుల బదిలీలు

**జహీరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఒక సీఐతో పాటు పలువురు ఎస్ఐలు బదిలీ అయ్యారు. ఇంత వరకు జహీరాబాద్ పట్టణ సీఐగా పనిచేసిన తోట భూపతి హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సంగారెడ్డి ట్రాఫిక్ నుండి బి.రాజు నియమితులయ్యారు. జహీరాబాద్ రూరల్ ఎస్ఐగా పనిచేసిన పరమేశ్వర్ సీఐగా ప్రమోషన్ రావడంతో రూరల్ ఎస్ఐగా పటాన్‌చెరువు నుండి సిహెచ్ ప్రసాద్‌రావు బదిలీపై వచ్చారు. కిరాక్‌పల్లి ఎస్ఐగా పనిచేస్తున్న ఎం.కాశీనాథ్ బదిలీ అయ్యారు. అద్నూర్ ఎస్ఐగా పనిచేస్తున్న వినయ్‌కుమార్ కొండాపూర్ ఎస్ఐగా బదిలీ అయ్యారు. జహీరాబాద్ పట్టణ టూ టౌన్ ఎస్ఐగా శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఝరాసంగం ఎస్ఐగా పనిచేస్తున్న సమద్ సంగారెడ్డికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎం.కిష్టయ్య బదిలీపై వచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయంలో దీర్ఘకాలంగా ఒకే జిల్లాల నిర్వహిస్తున్న సీఐ, ఎస్ఐలు, డిఎస్‌పిలను ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బదిలీ చేస్తున్నారు. అందులో భాగంగానే సీఐ, ఎస్ఐ బదిలీలు అయ్యాయి.

# గొల్లపల్లిలో శ్రీమల్లికార్జునస్వామికి రుద్రాభిషేకం,పూజలు

**నర్సాపూర్, జూలై 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోని శ్రీకేతకీ బ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం బిజెపి నియోకవర్గ కన్వీనర్ వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ దంపతుల పత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకేతకీ సహిత బ్రమరాంభిక మల్లికార్జునస్వామికి దుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, నమకం, చమకం, బిల్వ పత్రాలతో పూజలు చేశారు. పూజారి, వేదపండితులు హరిప్రసాద్వర్మ మంత్రోచ్ఛరణల మధ్య సాగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణదాత, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ఆలయం నిర్మించినప్పటి నుండి ఇప్పటివరకు నిత్య పూజలు,ఆదివారాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ మేరకు ఎల్లప్పుడు ప్రజలనందరిని చల్లంగా చూడాలని ఆ మల్లికార్జున స్వామిని వారు వేడుకున్నారు. పూజలఅనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత,నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్, ఆలయ పూజారి హరిప్రసాద్‌శర్మ ,భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి హరీష్‌రావు

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

అషాడమాసం పురస్కరించుకుని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టినట్లు సిద్దిపేట పట్టణంలో బోనాల పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని 5వ వార్డులోని శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల జాతర ఉత్సవంలో అదివారం ఆయన అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా అమెరికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, యూరోప్ వివిధ దేశాలలో ఉండే తెలంగాణ ప్రాంతవాసులు బోనాల పండుగ జరుపుతూ ఈ ప్రాంత ప్రజల సంస్కృతి, సంప్రదాయం కాపాడే ప్రయత్నం జరుగుతుందన్నారు. ప్రజలంతా కులమాతాలకు అతీతంగా ఎంతో సంతోషంగా బోనాల పండుగను జరుపుకుంటున్నారని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని మంచి పంటలు పండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రారి ్థనించినట్లు తెలిపారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయం కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అయన వెంట ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా మిట్టపల్లి రాజేశ్వర్

నియమక పత్రం అందుకుంటున్న రాజేశ్వర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూలై 16, ప్రభాతవార్త:** ఆమ్ ఆద్మీ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా మిట్టపల్లి రాజేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బాధ్యులు నియామకపత్రాన్ని అందజేశారని మిట్టపల్లి రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇంతకుముందు నర్సాపూర్ నియోజకవర్గం కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వాహించానన్నారు. పార్టీతనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను ప్రజల సహకారంతో సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఎప్పటికప్పుడు ఎండకడతామని అన్నారు.

### కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై

## పోరాటాలకు సన్నద్ధం కావాలి

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బీరం మల్లేశం**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

మాట్లాడుతున్న మల్లేశం

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభు త్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా విశాల ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీరం మల్లేశం పిలుపు నిచ్చారు. జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో అది వారం నిర్వహించిన కార్మిక సంఘాల జిల్లా సదస్సు లో ఆయన పాల్గొని మాట్లాడారు.కే ంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రజా, కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తుందన్నారు. జాతీయ సహజ వనరులు, ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మే స్తుందన్నారు. చీటికిమాటికి పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను పెంచుతూ పేదలకు తీరని అన్యాయం చేస్తుంద న్నారు. ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగు తున్న ఉద్యమాలపై ఉక్కు పాదం మోపిందన్నారు. అనేక త్యాగాలు, రక్తతర్పణతో పోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లు మారుస్తూ పార్లమెంట్‌లో చట్టం తెచ్చిందన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీసవేతనాలు నిర్ణయించే మౌలిక విధా నానికి మంగళం పాడిందన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాల రాస్తుందన్నారు. రాబోయేకాలంలో కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై మరింత ఉధృతంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సులో సీఐటీయూ, ఏఐటీయూసి, హెచ్ఎంఎస్ నాయకులు కిష్టపురం లక్ష్మణ్, గోపాలస్వామి, ఈదరి మల్లేశం, జి.మధు, ఎల్లయ్య, దాసరి కళావతి, పద్మ, స్వామి, చొప్పరి రవికుమార్, మహేష్, కనకయ్య అశోక్, సంపత్, నర్సింలు, ఇదారి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనం సమర్పించిన ఎమ్మెల్యే

**చిన్నశంకరంపేట,జూలై 16, ప్రభాతవార్త:**

మండల పరిధి చందాపూర్‌లో నిర్వహించిన బోనాలలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం చందాపూర్ గ్రామంలో బోనాల ఉత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించారు. ఆమె వెంట సర్పంచి రమాదేవి,నాయకులు శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చందాపూర్‌లో బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# మెదక్ బిఆర్ఎస్ టిక్కెట్ ఎవరిని వరించునో..?

**అధికార పార్టీలో అంతర్గత కుమ్ములాటలు**

**స్వపక్షంలోనే విపక్షంలా మారిన నేతలు**

**ఒకవైపు ఎమ్మెల్సీ.. మరోవైపు మైనంపల్లి వారసుడు**

**హ్యాట్రిక్ దిశగా పావులు కదుపుతున్న ఎమ్మెల్యే పద్మ**

**సంగారెడ్డి బ్యూరో, జూలై 15 ప్రభాతవార్త:**

ఉమ్మడి జిల్లాలోనే మెదక్ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. ఉద్యమ సమయంలోనూ ఈ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఇచ్చిన అన్ని పిలుపులను అందుకుని ఉద్యమ నేత పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వ హించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనం తరం ఏర్పాటైన మొదటి ప్రభుత్వంలోనూ ఈ స్థానం నుంచి ప్రాతినిథ్యం వహించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి శాసనసభ తొలి ఉప సభాపతిగా ఉన్నారు. ఆవి ర్భావం నుంచి ఇప్పటివరకు ఈ నియోకవర్గంలో అంత పట్టుఉన్న బీఆర్ఎస్ పార్టీలో ఇప్పుడు అంతర్గత కుమ్ము లాటలు మొదలయ్యాయి. నియోజకవర్గంలో ఏక చక్రా ధిపత్యంగా పాలన కొనసాగిస్తూ ఇటీవల జిల్లా పార్టీ అధ్య క్షురాలిగా ఎన్నికైన స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి స్వపక్షంలోనే విపక్షంగా మారిన నేతలతో ఇంటి పోరును ఎదుర్కొంటోంది. ఇలాంటి తరుణంలో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ టిక్కెట్ ఎవరిని వరించునో అన్న అంశంపై ప్రభాతవార్త ప్రత్యక కథనం...

రానున్న ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ టిక్కెట్ మాకంటే మాకంటూ నేతలు ఎవరికి వారు ప్రచా రం చేసుకుంటున్నారు. ఇప్పటికే రెండుసార్లు ఈ నియో జక ర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి మరోసారి పార్టీ తనకే అవకాశం కల్పిస్తుం దని ధీమాలో ఉన్నప్పటికీ కొంత కాలంగా సొంత పార్టీ నేతలతోనే ఇబ్బందులు ఎదుర్కుంటుంది. రాష్ట్ర ముఖ్య

ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

ఎంఎస్ఎస్‌వో చైర్మన్ రోహిత్

మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్‌కు అత్యంత సన్నిహితులైన ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కొంత కాలంగా పార్టీ టిక్కెట్ తనకు వస్తుందంటూ నియోజక వర్గంలో పలు కార్యక్రమాలను చేపడుతున్నారు. దీంతో నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల మధ్య కోల్డ్ వార్ మొదలైంది. బయటికి సొంత పార్టీ నేతలే అయినా ఎవరికి వారు కార్యక్రమాలను నిర్వహిస్తూ వర్గాలుగా పార్టీ ని చీల్చారు, పద్మాదేవేందర్‌రెడ్డితో విభేదాలు ఉన్న కొంత మంది ద్వితీయశ్రేణి నాయకులు అప్పట్లో శేరి సుభాష్‌రెడ్డి తో కలిసి నియోజకవర్గంలో పర్యటించారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే వర్గపోరు కొనసాగుతున్న తరుణంలో మల్కాజి గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తనయుడు, ఎంఎస్ఎస్‌వో చైర్మన్ రోహిత్ నియోజకవర్గంపై పట్టు సాధించేందు పర్యటనలు చేస్తున్నారు. ఇప్పటివరకు ద్విముఖ పోటీ ఉన్న నియోజకవర్గంలో రోహిత్ ఎంట్రీతో త్రిముఖ పోటీగా మారింది. ఇదే సందర్భంలో గత కొన్ని నెలలుగా ఆక్టీవ్‌గా ఉన్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి ప్రస్తు తం ఆ ఊపు కొనసాగించడం లేదు. దీనికి తోడు నియో జకవర్గ పరిధిలోని మండలాల్లో ఎమ్మెల్సీ వర్గంగా ఉన్న నేతలు రోహిత్‌కు మద్దతు పలుకుతున్నట్లు తెలుస్తుంది. అంతర్గతంగా మైనంపల్లి హనుమంతరావు, శేరి సుభాష్ రెడ్డిల మధ్య ఒప్పందాలు జరిగినట్లు సమాచారం.

**మెదక్ నియోజకవర్గంలో రోహిత్ రాణించేనా..**

మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తనయుడు, ఎంఎస్ఎస్‌వో చైర్మన్ రోహిత్ మెదక్ నియో జకవర్గంపై ఎంతవరకు పట్టు సాధిస్తాడనే సందేహాలు ఉన్నాయి. అధిష్టానం ఆశీస్సులు ఉన్నాయని, తనకు ఖచ్చితంగా మెదక్ టిక్కెట్ వస్తుందని సన్నిహిత నేతలతో చెబుతున్నప్పటికీ బాహ్యంగా ఆ దిశగా పనిచేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కేవలం ఎంఎస్ఎస్‌వో చైర్మన్‌గా స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తూ అడపాదడపా పర్య టనలు చేస్తున్నారు. అంతేకాకుండా నియోజకవర్గ కేంద్ర మైన మెదక్‌తోపాటు ఇతర మండలాల్లో రోహిత్ పర్యటన సందర్భంగా ముఖ్య నేతలు ఎవరూ పాల్గొనడం లేదు. ఎక్కడికి వెళ్లినా స్థానిక నేతలు కాకుండా కొంత మంది యువత మాత్రమే పాల్గొంటుండంతో ఆయనకు టిక్కెట్ దక్కుతుందన్న దానిపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. నియోజకవర్గ పరిధిలోని కొంత మంది ముఖ్య నేతలు హైదరాబాద్‌లోని నివాసానికి వస్తున్నారని, పరోక్షంగా మద్దతు ప్రకటిస్తున్నారని ప్రచారం చేసుకుంటున్నప్పటికీ

నియోజకవర్గ పర్యటనలో ఆ నేతలు ఎవరూ రోహిత్ వెంట కనిపించకపోవడంతో టిక్కెట్ దక్కదనే ఆరోపణ లకు బలం ఇస్తున్నాయి.

**హ్యాట్రిక్ దిశగా పావులు కదుపుతున్న పద్మాదేవేందర్‌రెడ్డి..**

సొంత పార్టీలోనే ఇంటి పోరును ఎదుర్కుంటున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మరోసారి టిక్కెట్ దక్కించు కొని హ్యాట్రిక్ సాధించే దిశగా పావులు కదుపుతున్నారు. తరచూ నియోజకవర్గ పర్యటనలు చేపట్టే ఎమ్మెల్యే ఈ మధ్యకాలంలో ఇంకా ఎక్కువగా పర్యటనలు చేస్తూ అభి వృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా ఆయా మండ లాల్లో జరిగే శుభ, అశుభ కార్యాల్లోనూ పాల్గొంటూ తన మార్క్‌ను చూపిస్తున్నారు. జిల్లా మంత్రి హరీష్‌రావుతో పాటు పార్టీ అధినేత కేసీఆర్ ఆశీస్సులు తమకే ఉన్నా యని, టిక్కెట్ దక్కించుకుని మరోసారి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తు న్నారు. ద్వితీయశ్రేణి నాయకుల్లో అసంతృప్తి ఉన్న నేత లతో బుజ్జగింపులు జరుపుతూ తన వెంటే కొనసాగేలా వ్యూహాలను అవలంభిస్తున్నారు. తాను జిల్లా కేంద్రం ఏర్పాటుతో పాటు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, నాయకులు, కార్యకర్తలే తన బలమని, ఎవరూ అధైర్యపడవద్దని, టిక్కెట్ తనకు వస్తుందని చెబు తున్నట్లు సన్నిహితుల ద్వారా తెలుస్తుంది. అంతేకాకుండా ఉమ్మడి జిల్లాలోనే గట్టి పోటీనిచ్చే ప్రతిపక్ష నాయకులు లేని నియోజకవర్గం మెదక్. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త వారికి టిక్కెట్ కేటాయించే ఆలోచన పార్టీకి లేదని, దీంతో పద్మాదేవేందర్‌రెడ్డికే మరోసారి అవకాశం కల్పించే పరిస్థితులు ఉన్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అవార్డును అందుకుంటున్న బాలబ్రహ్మం

### బాలబ్రహ్మంకు కళాప్రపూర్ణ బిరుదు

**కొండపాక, జూలై 16, ప్రభాతవార్త :** బుర్రోజు బాల బ్రహ్మంను వరించిన జోతిర్వాస్తు పౌరోహిత కళాప్రపూర్ణ బిరుదు. ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞా ్న కేంద్రంలో సిజిఎస్ వల్లూరి గ్రూప్ చైర్మన్ విఆర్ శ్రీనివాస్‌రాజు పౌండేషన్ ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం కార్యక్రమంలో బుర్రోజు బాలబ్రహ్మచార్యులకు బంగారు నంది అవార్డు తో పాటు జ్యోతి ర్వాస్తు పౌరోహిత కళా ప్రపూర్ణ బిరుదును ప్రదానం చేసినట్లు ఆయన తెలి పారు. జ్యోతిర్వాస్తు పురోహితులుగా ప్రజలకు సేవ చేస్తు ప్రజల మన్ననలు పొందినందుకు అవార్డు అందించినట్లు చైర్మన్ రాజు అన్నారు. అనంతరం అవార్డు అందుకున్నందుకు పలువురు వక్తలు అబినందించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కొదండరామ్, తెలంగాణ పోలీస్ హౌజింగ్ చైర్మన్ దామోదర్ ఉపేందర్, నిత్యనంద యోగే ంద్ర సా ్వమి తదితరులు పాల్గొన్నారు.

### హుస్నాబాద్ ఆసుపత్రిపై వైద్య విధానపరిషత్ కమిషనర్‌కు ఫిర్యాదు

**హుస్నాబాద్, జూలై 16, ప్రభాతవార్త :** హుస్నాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తించాల్సిన వైద్యులు దుమ్మాలు కొడుతూ వంతుల వారిగా విధులకు వస్తున్న తీరుపై వైద్య విధాన పరిషత్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు గడిపె మల్లేష్ చెప్పారు. హుస్నాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను సంప్ర దించి విషయం గురించి అడిగితే ఇదే పద్ధతి రాష్ట్రమంతటా ఉందని ఇది ఒక్క హుస్నాబాద్ ఆసుపత్రిలోనే కాదని వ్యంగ్యంగా సమాధానమిస్తున్నారని గడిపె మల్లేష్ అన్నారు. ఇప్పటికైనా పేద రోగుల బాగోగులను దృష్టలో పెట్టుకుని ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మల్లేష్ కోరుతున్నారు.

హుస్నాబాద్ ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న గడిపె మల్లేష్

## నిరుపయోగంగా ఉన్న సామాన్లకు వేలంపాట

**-జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని**

**మెదక్ అర్బన్, జూలై 16 ప్రభాతవార్త:**

జిల్లా పోలీసు శాఖలో నిరుపయోగంగా ఉన్న సామాన్లకు వేలంపాట నిర్వ హిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. వేలంపాట ఈ నెల 18వ తేదీన ఉదయం 10 గంటలకు మెదక్ పోలీస్ స్టేషన్ దగ్గర గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ వేలంలో షామియానాలు, టెంట్లు, డ్రాగన్ లైట్స్, హెల్మెట్స్, కంప్యూటర్ విడి భాగాలు తదితరాలు ఉన్నాయని వివరించారు. ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఆర్ఐ అచ్యుతరావు 8712657911, నాగరాజు 8712573037 నెంబర్లలో సప్రదించవచ్చని తెలిపారు.

## రశీదు లేని విత్తనాలు పట్టివేత

**చిన్నశంకరంపేట, జూలై 16, ప్రభాతవార్త:**

ఆటోలో పట్టుకున్న నకిలి గులికలు

చిన్నశంకరంపేట పట్టణంలో రశీదులేని విత్తనాలను అమ్ముతున్న వాహనాన్ని రైతులు ఆదివారం పట్టుకున్నారు వారి గురించి ఆరా తీయగా నిజామాబాద్ జిల్లా, మెట్‌పల్లి వాసులమని వారు తెలిపారు. వెంటనే మండల వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయమై వార్త మండల వ్యవ సాయాశాఖ అధికారి లక్ష్మీప్రవీణ్‌ను వివరణ కోరగా గులికలను పరిశీలించి అసలువా..నకిలివా అని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు దుకాణాల వద్ద ఏ వస్తువు కోన్నా వాటి రశీదులను అడిగి తప్పనిసరిగా తిసుకోవాలన్నారు. రశీదు ఇవ్వనిపక్షంలో సమాచారం అందించాలన్నారు.

## రంజా తండాలో గిరిజన మహిళ అదృశ్యం

**నర్సాపూర్, జూలై 16.ప్రభాతవార్త:** గిరిజన మహిళ అదృశ్యమైన సంఘటన నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి గ్రామ సమీపంలోని రంజాతండాలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, బాధితుల కథనం ప్రకారం... రంజాతండాకు చందిన విస్లావత్ శాంతి(48) గత నెల 27న అన్న విస్లావత్ ప్రసాద్‌తో డబ్బుల, భూముల పాస్‌బుక్ ల విషయంలో గొడవపడి ఇంటికి వచ్చిందని తెలిపారు. 29వ తేదీన ఉదయం పొలానికి వెళుతున్నానని చెప్పి వెళ్లి సాయంత్రం అయినా ఇంటికి రాలేదన్నారు. ఈ మేరకు చుట్టుపక్కల, బంధువుల వద్ద ఎంత వెదికినా ఆచూకి లభించలేదు. ఆమె ఇంటి నుండి బయటకు వెళ్లే టప్పుడు ఎరుపు రంగు దస్తులు ధరించి ఉండగా ఎత్తు 5.2, నలుపురంగు కలిగి ఉంటుందని చెప్పారు. ఈ మేరకు కుమారుడు మోహన్ నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కుమారుడు మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

3కె రన్‌లో పాల్గొన్న మహిళలు, బాలికలు

## హాఫ్ మారథాన్ రన్‌ను విజయవంతం చేయాలి : సీపీ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

స్వచ్ఛ సిద్దిపేట, ఆరోగ్య సిద్దిపేటలో భాగంగా సిద్దిపేటలో ఉన్న చైత న్యాన్ని రాష్ట్రానికి, ప్రపంచానికి చాటా చెప్పే విధంగా ఆగస్టు 6న హాఫ్ మారథాన్ రన్ నిర్వహిస్తున్నట్లు సీపీ ఎన్.శ్వేత అన్నారు. అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తున్న సిద్దిపేట ఎన్నో రంగాలలో అదర్శంగా నిలుస్తుం దన్నారు. స్వచ్ఛ సిద్దిపేట ఆరోగ్య సిద్దిపేటలో భాగంగా అదివారం ఉద యం పట్టణంలోని బాలికల పాఠశాల మైదానంలో సిద్దిపేట రన్నర్ అసోసియేషన్, పోలీసుశాఖ ఆధ్వర్యంలో మహిళలకు, బాలికలకు నిర్వ హించిన 3కె రన్‌ను సీపీ శ్వేత ప్రారంభించారు. 3కె రన్ పట్టణంలోని పట్టణంలోని ప్రధాన వీధులగుండా సాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు చొరవతో రాష్ట్రానికి, ప్రపంచానికి తలమానికంగా వెల్లువిరుస్తున్న రంగనాయకసాగర్ ప్రాజెక్టుపై ఆగస్టు 6న హాఫ్ మారథాన్‌రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల యువతి, యువకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. హాఫ్ మారథాన్ రన్‌ను ఆహ్లాదరకమైన వాతావరణంలో అత్యద్భుతంగా నిర్వహించడం జరుగు తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఆరోగ్యాన్ని మించింది మరోటి లేదన్నారు. ప్రతి రోజు వాకింగ్, రన్నింగ్, యోగా, ధ్యానం,స్విమ్మింగ్ చేయాలన్నారు. హెచ్‌టిటిపిఎస్//ఎస్‌హెచ్‌ఎం 23.ఐక్యూ 301.సిఎంఓ లింక్ ఓపెన్ చేసి హాఫ్ మారథాన్ రన్‌లో వివ రాలు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హైదారాబాద్ అథ్లెటిక్ కోచ్ నిరంజన్, ఎస్‌బి సీఐ రఘుపతిరెడ్డి, వన్‌టౌన్ సీఐ బిక్షపతి, 43వ వార్డు కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ,ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, మహిళా సీఐ సుజాత, సువర్ణ, దుర్గ,సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తుల బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చి నిధుల గోల్‌మాల్‌పై వాగ్వాదం

**నర్సాపూర్, జూలై 16, ప్రభాతవార్త:** సిఎస్ఐ చర్చి నిధుల గోల్‌మాల్ పై ఇరువర్గాల మధ్య వాగ్వివాదం జరిగిన సంఘటన నర్సాపూర్ మున్సి పాలిటీ పరిదిలోని సిఎస్ఐ చర్చిలో ఆదివారం జరిగింది.ఈ సంఘటన వివరాల్లోకి వెలితే నర్సాపూర్ పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో ఆరాదన కార్యక్రమం ముగిసిన అనంతరం సంఘ సభ్యులు సిఎస్ఐ చర్చికి వచ్చిన కానుకల లెక్కలు సుమారు 50 లక్షలకు సంబందించిన వివరాల అడిగారు. ఈ లెక్కలను చర్చి ఫాధర్‌ను సంఘ సభ్యులు అడిగితేఆయన నిరాకరించారు. లెక్కలను గత ఆర్థిక సంవత్సరంలో చర్చి ఫండ్ ఖర్చు చేసినట్లుగా పాదర్ చూపిస్తున్నారు. ఖర్చులకు సంబందించిన బిల్లులు, ఓచర్లు చూపించమని అడిగితే నిరాకరించారు. దీంతో ఆగ్రహించిన సంఘ సభ్యుల ఇరువార్గల మధ్యన వివాదం చెలరేగి నీవెంత అరే నీవెంత అని ఘర్షణ దిగారు. కాగా ఇక్కడ పూర్తిగా ఘర్షణ వాతావర్ణం నెలకొంది. గతంలో పనిచేసిన బిషప్ ప్రొద్భలంతో సిఎస్ఐ చర్చిలో నిబంధనలకు విరుద్ధంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ సభ్యుల ఆమోదంతో ఎవ్వరికి తెలుపకుండా వారే ఆమోదం తెలుపుకొని లక్షల్లో డబ్బులు అన్యాక్రాంతం చేశారని ఆరోపించారు.దీనిపై పూర్తి విచారణ జరిపి సంఘ సభ్యులకు బిల్లులు చూపించి పూర్తి వివరాలను తెలుపాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనచేస్తామని వారు హెచ్చరించారు.

సిఎస్ఐ చర్చిలో వాగ్వాదం చేసుకుంటున్న ఇరు వర్గాల సభ్యులు

# అధ్వానం అల్లాదుర్గం-చేవెళ్ల బీటీ రోడ్డు

**అల్లాదుర్గం, జూలై 16 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠ శాల పక్క నుండి వెళ్లే బీటీ రోడ్డు చేవెళ్ల వరకు పూర్తి గా ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందిగా తయారైనట్లు ఇరు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. తొమ్మిదేండ్ల క్రితం ఈ రోడ్డు ధ్వంసమై బీటీ రోడ్డుపై కంకర తేలి ద్విచక్రవాహనాలు నడపలేని పరిస

# బోనమెత్తిన నగరం

**అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా, సుఖ శాంతులతో ఉండాలని నాయకులు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని వివిధ ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు.**

శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి ఆలయంలో మంత్రిని సత్కరిస్తున్న ఈ ఓ వంగా అంబుజా.ఆలయ ఫౌండర్ ఛైర్మన్ చెక్కల సుభాష్ ముదిరాజ్‌లు, చిలకలగూడ కమ్మమైసమ్మ ఆలయంలో అమ్మవారి దర్శనం చేసుకుంటున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, బోనాల ఉత్సవాలలో పాల్గొన్న వారిని సన్మానిస్తున్న నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అమ్మవారికి భోనం సమర్పించేందుకు కుటుంబ సమేతంగా వెళ్తున్న కార్పొరేటర్ గొంటి శంకర్ యాదవ్, మణికొండ మున్సిపల్ పరిధిలోని చిత్రపురి కాలనీలో బోనాల పండుగ జరుపుకుంటున్న దృశ్యం, కంటోన్మెంట్‌లోని అమ్మవారి దేవాలయాల్లో పూజలు చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

కట్టమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలలో కుటుంబ సమేతంగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, పికెట్ అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న బిఆర్ఎస్ నేత శ్రీగణేష్ తదితరులు

మహంకాళి ఆలయంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను గజమాలతో సన్మానిస్తున్న ఆలయ కమిటి ప్రతినిధులు

## దేవాలయాల్లో మంత్రి పూజలు

**గోషామహల్..** బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం గోషామహల్ నియోజక వర్గం లోని పలు దేవాలయాల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా గౌలి గూడలోని మహంకాళి దేవాలయంలో నిర్వాహకులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను భారీ గజమా లతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బేగంబజార్ కార్పొరేటర్ గొంటిశంకర్‌యాదవ్, రాకేష్ జైస్వాల్, బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్, బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్ కుమార్‌గౌడ్,మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త,గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఆలపు రుషోత్తం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపు కునే పండుగ బోనాల ఉత్సవాల న్నారు. అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ బుర్రా చిట్టి ఆధ్వర్యం లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా బోనాలు

పద్మానగర్‌లో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో బొంబాయ్ శ్రీనివాస్ తదితరులు

కుత్బుల్లాపూర్, జూలై 16 ప్రభాతవార్త : నగర శివారు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్‌లో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో అమ్మ వారికి ఫలహారాలతో కూడినబోనాలు, వాయిధ్యాల మధ్య ఘనంగా సమర్పించారు. బొంబాయ్ శ్రీనివాస్ నేతృత్వంలో కుంటుంబసభ్యులు, కాలనీ వాసులు అమ్మవారికి బోనాలను సమర్పించి అమ్మవారి ఆశీర్వా దాలను పొందారు. పురవీధులగుండా బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి మొక్కులను సమర్పించారు.

## బోనాల్లో పాల్గొన్న కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం,చిత్రంలో కొట్టే రాజా సదానంద్, మల్లేశ్, శ్రీహరి, చిరంజీవి గుప్తా తదితరులు

కుత్బుల్లాపూర్, జూలై 16 ప్రభాతవార్త : చింతల్ డివిజన్‌లో భారతీయ జనతాపార్టీ నాయకులు, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో చింతల్ డివిజన్ భారతీయ జనతాపార్టీ నాయకులు కొట్టె సదా నంద్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు నిర్వహించగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలంగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతల్ డివిజన్ శ్రీసాయికాలనీ నాయ కులు మల్లేశ్, శ్రీహరి, చిరంజీవి గుప్తాలతోపాటుకాలనీ వాసులు పెద్దఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర బిజెపి నాయకులు కూన శ్రీశైలంగౌడ్ మాట్లా డుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో తులతూగాలని అమ్మవారికి వేడుకున్నట్లు తెలిపారు.

## కామన్ సివిల్ కోడ్ అమలు దేశ విచ్ఛిన్నానికి దారితీస్తుంది

సైఫాబాద్, జులై 16 ప్రభాతవార్త: అడుగడుగున జీవన వైరుధ్యంలో నివసిస్తూ భిన్నత్వంలో ఏకత్వం చాటుతు న్న భారతవనిలో దేశ ప్రజల సంస్కృతికి, సంప్రదాయాలను గౌరవించకుండా కామన్ సివిల్ కోడ్ (యుసిసి) అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చడం దేశ విచ్ఛిన్నానికి దారి తీసుస్తుందని భారతీయ లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. వెంకటరాజేశ్వేర్‌రావు ఆరోపించారు. దేశ ప్రజలో చీలికలు తెచ్చేందుకే కోడ్ ప్రస్తావనను కేంద్రం తీసుకు వచ్చిందని దీనికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్య మించాల ని దేశ ప్రజలకు, అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. కేంద్రంలో 9 సంవత్సరాలకుపైగా అధికారంలో ఉన్న బిజెపి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి పౌర సత్వం గురించి తెరలేపిందన్నారు.

## మలయాళం పుస్తకాల ఆవిష్కరణ సభ

చిక్కడపల్లి, జూలై 16 ప్రభాతవార్త: లక్ష్మీనాగేశ్వర్ రచించిన 'మధులత' ఆంగ్లం, మలయాళం పుస్తకాల ఆవిష్కరణ సభ ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కుల నిర్మూలన సంఘం అధ్యక్షుడు ఎండి.వహీద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి హాజరై పుస్తకాలను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ పుస్తక పరిచయాన్ని మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షుడు బి.సాంబశివరావు నిర్వహించగా విశిష్ట అతిథులుగా కేంద్ర సాహిత్య అకా డమి పురస్కారగ్రహీత, కవి నిఖిలేశ్వర్, నారాయణ గురు ధర్మప్రచార సభ సమన్వయకర్త, (మలయాళం వెర్షన్) సత్యబాయి, హైదరాబాద్ బుక్ ట్రస్ట్ గీతా రామస్వామి, ఇంగ్లీష్ వెర్షన్, జీఆర్ఈ కోచ్ సిఎం. రాజన్, మైత్రి బుక్ పబ్లిషర్స్ లాల్ సలాం పాల్గొన్నారు.

### అమ్మదయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి : మంత్రి తలసాని

**బేగంపేట..** అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా, సుఖ శాంతులతో ఉండాలని,మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.ఆదివారం నగరంలోని వివిధ ఆలయాలను మంత్రి తలసాని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా భక్తులకు ఆలయాల్లో అందుతున్న సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. బేగంపేట శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయాన్ని సందర్శించిన మంత్రికి ఆలయ ఈ ఓ వంగా అంబుజా,ఆలయ ఫౌండర్ ఛైర్మన్ చెక్కల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అర్చకులు మంత్రి తలసానికి పూర్ణకుం భంతో స్వాగతం పలికి ఆలయంలోనికి తోడ్కొని వెళ్లారు. అనంతరం మంత్రి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందజేసారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట తలసాని స్కైలాబ్ యాదవ్, బాక్సర్ అశోక్, కార్పొరేటర్ మహే శ్వరి,చెక్కల కాంచనమాల ముదిరాజ్, సి.సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

### కట్టమైసమ్మ ఆలయంలో బోనాల వేడుకలు

**సికింద్రాబాద్..** డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఆదివారం బోనాల వేడుకలను పురస్కరించుకొని చిలకలగూడలోని చారిత్రాత్మకమైన కట్టమైసమ్మ, పోచమ్మ దేవాలయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలం దరూ సుఖ: సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్న ట్లు తెలిపారు. కార్పొరేటర్‌లు సామలహేమ, కందిశైలజ, రాసూరి సునీత, బీర్ఎస్ యువనేతలు తీగుళ్ల కిషోర్ కుమార్ గౌడ్, కిరణ్‌కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, సాయికిరణ్ యా దవ్ పాల్గొన్నారు. అంతకు ముందు దేవాదా య శాఖ సహా య కమిషనర్ కృష్ణ, ఆధ్వర్యంలో ఆలయ అధికా రులు పద్మారావుగౌడ్‌కు సంప్రదాయబద్దంగా స్వాగ తం పలి కారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ భక్తులతో ము చ్చటించారు. జలమండలి ఆధ్వర్యంలో తాగునీటి క్యాంపును, వైద్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును ప్రారంభించారు.

### తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టెవే బోనాల ఉత్సవాలు

**సికింద్రాబాద్..** తెలంగాణ ప్రభుత్వం బోనాల ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్ కాలనీలోని శ్రీ బంగారు మైసమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాల సందర్భంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఉత్సవాలను పురస్కరిచుకొని అమ్మవారి కోసం ప్రత్యేకంగా మగ్గంపై నేసిన చీరను ధరించిన అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రం పవన్‌కుమార్ గౌడ్, మంజులత, రవీందర్ సాగర్, మిట్టపల్లి బాబురావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**అఫ్జల్‌గంజ్..** ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలను జరుపుకోవాలని నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రజలను కోరారు. ఆదివారం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని బజార్‌ఘాట్ ఏడుగుళ్ల దేవాలయంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు,సంఘ సేవకులు అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా వారిని సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌శాలువ కప్పి సన్మానిం చారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివా రం పురానాపూల్ స్వామి వివేక నంద నగర్ దేవాలయంలో అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారి బోనాల ఉత్సవాలు కన్నుల పండువగా సాగింది. అమ్మవారికి బ్యాండ్ మేళాల మధ్య అమ్మవారి తొట్టెలను ఊరేగింపుగా తీసుకుని వెళ్లి బోనాలను సమర్పించారు.కాగా అఫ్జల్‌గంజ్ సమీపంలోని అశోక్‌బజార్‌లోని ఉజ్జిని మహా ంకాళి ఆలయంలో ఆదివారం అమ్మవారికి అభిషేకం నిర్వహిం చిన అనంతరం అమ్మవారికి బోనాలు,తొట్టెలను సమర్పించారు.

**బేగంబజార్..** తెలంగాణ ప్రాంత వాసులు,జానపద నృత్యాలు,జానపద గేయాలు ప్రాచీన సంప్రదాయాలతో హైటెక్ నగరంలో ఉన్న తమ సంస్కృతిని,సంప్రదాయాన్ని ఏ మాత్రం మరిచి పోలేదని బోనాలలో నిరూపించుకున్నారు. ఆదివారం ఆయా దేవాలయాల వద్ద మైకులలో వినిపించే అమ్మవారి జానపద గీతాలతో సంబరాలను చూసేందుకుగాను భక్తులు ఎంతో ఆసక్తి చూపారు.బోనాలను నెత్తిన పెట్టుకుని శివసత్తులు,పోతరాజులు ఓం నమశివాయ అంటూ చేతిలోని కొరడాలను జులిపిస్తూ పరుగులు తీస్తూ భక్తులకు ఆశీర్వాదాలిచ్చారు.బాజా భంత్రీల మధ్య యువకుల కేరింతలు నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. దీంతో మైకులు హోరెత్తాయి. గౌలిగూడ మహంకాళి అమ్మవారి దేవాలయంలో బేగంబజార్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి ప్రతిపక్ష నేత గొంటి శంకర్‌యాదవ్ కుటుంబ సమేతంగా బ్యాండ్ మేళాల మధ్య అమ్మవారికి బోనంతో పాటు తొట్టెలను సమర్పించారు.

### చిత్రపురిలో బోనాల పండగ జరుపుకున్న సినీ కార్మికులు

**నార్సింగి..** మణికొండ మున్సిపల్ పరిధిలోని చిత్రపురి కాలనీలో ఆదివారం బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి. కాలనీ అధ్యక్షులు వల్లభనేని అనిల్, కౌన్సిలర్ హైమాంజలిలు బోనాల వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశారు. సినీ కార్మికులు, సీనియర్, జూనియర్ నటులు పందలాది మంది ఈ వేడుకల్లో పాల్గొని మైసమ్మా, మైసమ్మా పాటకు ఆడిపాడి నృత్యాలు చేశారు. అమ్మవారి భక్తిగీతాలపతో చిత్రపురి కాలనీ అంతా మారుమ్రోగింది. మణికొండ మున్సిపల్‌లో జరిగిన బోనాల వేడుకల్లో చైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కన్నుల పండువగా ప్రారంభం అయిన కట్టమైసమ్మ బోనాలు అమ్మవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు**

**ధర్నాచౌక్..** లోయర్ ట్యాంక్‌బండ్ పై నున్న కట్ట మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవం గా ప్రారంభం అయ్యాయి. ఆదివారం తెల్లవారుఝామున అమ్మవారికి పంచామృత అభిషేకంతో ప్రారంభం అయిన వేడుకలు అర్ధరాత్రి నిషీపూజ, ద్వారబంధనంతో ముగిశాయి. బోనాల పండుగ సందర్భంగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్థానిక కార్పొరేటర్ రచనశ్రీ, బీఆర్ఎస్ నేత, మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ కుమారుడు తలసాని సాయికిరణ్, నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ సైతం ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు గోల్కొండ గౌతంకుమార్, కార్యనిర్వహ ణాధికారి సాంబశివరావు, ప్రధాన అర్చకులు సాత్విక్‌శర్మ, రాజేష్‌శర్మ, బీజేపీ నేతలు వెంకటేష్, సలంద్రి శ్రీనివాసయాదవ్, బీఆర్ఎస్ నేతలు రాజశేఖర్‌గౌడ్, వల్లాల శ్యాం యాదవ్, రాకేష్‌కుమార్, కల్వగోపి, సిరిగిరి శ్యాం, రోహిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి

**కంటోన్మెంట్..** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. బోనాల ఉత్ సవాలను పురస గ్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 1వ వార్డు నల్లపోచమ్మ దేవాలయం ఏడు గుడుల ఆలయం, అదే విధంగా 6,4,5 వార్డులలోని పలు అమ్మవారి దేవాలయాల్లో జరిగిన బోనాల వేడుకలో ్ల ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని వెంకట్‌రావ్, నళిని కిరణ్, బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్,పెద్దాల నర్సింహ్మ, దశరతరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలో ఉండాలి : శ్రీగణేష్

ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు బిఆర్ఎస్ నేత ఎన్. శ్రీగణేష్ తెలిపారు. బోనాల ఉత్ సవాలను పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్‌లోని మారేడ్‌పల్లి, పికెట్, బోయిన్‌పల్లి పరిసర ప్రాంతాల్లోని అమ్మవారి దేవాలయాల్లో జరిగిన బోనాల వేడుకల్లో ్ల ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### బోనాల వేడుకల్లో పాల్గొన్న జంపన ప్రతాప్

**అడ్డగుట్ట..** బోనాల వేడుకలను పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ 1వ వార్డులోని వివిధ ప్రాంతాల్లోని అమ్మవారి దేవాలయాల్లో ్ల జరిగిన బోనాల వేడుకల్లో ్ల కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్, మర్రి అమరేందర్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వైభవంగా నల్లపోచమ్మ - మహంకాళి అమ్మవార్ల బోనాలు.**

**మెహిదీపట్నం..** ఆషాడమాస బోనాల ఉత్సవాలు కార్వాన్‌లో అత్యంత వైభవంగా కొనసాగాయి. భక్తులు స్థానిక అమ్మవార్లకు ప్రత్యేక పూజతో పాటు బోనాలు, తొట్టెలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. చల్లంగమూడు తల్లి అంటూ వేడుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గత నెల 22న గోల్కొండ కోటలో ప్రారంభమైన బోనాల ఉత్సవాలు ఆషాడమాసం చివరి ఆదివారం అన్ని దేవాలయాల వద్ద బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. బస్తీలు, కాలనీలలోని దేవాలయాల వద్ద స్థానిక భక్తులు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ - మహంకాళి మైసమ్మ ఉమ్మడి దేవాలయాల బోనాలు ఉత్సవాలు ఆదివారం అత్యం త భక్తిశ్రద్దలతో జరిగాయి. ఈ వేడుకల్లో దేవాలయ చైర్మన్ ఠాకూర్ అమర్‌సింగ్, బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్, జియాగూడ, గుడిమల్కాపూర్ డివిజన్‌ల మాజీ కార్పొరేటర్లు మిత్ర కృష్ణ, నాయకులు



కార్వాన్ దర్బార్ మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన వార్యాన గవర్నర్ బండారు

అంబారిపై ఊరేగుతున్న అమ్మవారి ఘటం

మారేడ్‌పల్లి మైసమ్మ బోనాల వేడుకల్లో చిందులు వేస్తున్న కిష్ణ యాదవ్

బండారి వెంకటేష్, బుగిడి అనూప్ కుమార్, సురేందర్‌సింగ్, సునీల్ యాదవ్, అంబటి శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

### అంబారిపై ఊరేగుతున్న అమ్మవారి ఘటం

**మెహిదీపట్నం..** కార్వాన్‌లో బోనాల ఉత్సవాలు అత్యంత వైభంగా కొనసాగాయి. భక్తులు బోనాలు, తొట్టెలను సమర్పించేందుకు దేవాలయాల వద్ద బారులుతీరారు. కార్వాన్ సబ్జిమండి, నట్రాజ్ నగర్‌లలోని నల్లపోచమ్మ - మహంకాళి దేవి అమ్మవార్ల 101వ వార్షికోత్సవ వేడుకలు ఆది వారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర పశుసం వర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పట్టువస్త్రాలు సమర్పించారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డిలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్యాట నందకిషోర్, ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేష్, కోశాధికారి కట్ట శ్రీనివాస్, అనందేశి విజయ్ కిశోర్, కట్ట రాజయ్య, గుడబోయిన శివరత్నం, జలగల వేణు, బుర్ర వేణుకుమార్, కట్ట శివరాజ్, కట్ట నర్సింగ్‌రావు, ఆవుశెట్టి శ్యాం సుందర్, గాండ్ల నీరంజన్‌బాబు కమిటీ సభ్యులు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

**మారేడ్‌పల్లి మైసమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు**

ఆషాడమాసంను పురస్కరించుకొని మారేడ్‌పల్లి మైసమ్మ దేవాలయంలో ఆదివారం నిర్వహించిన బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మైసమ్మ దేవాలయం నిర్వాహకులు సి.క్రిష్ణ యాదవ్ (గొల్లకిట్టు యాదవ్, తిరుమల్ వంశీల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాలు, పలహార బండి ఊరేగింపు వేడుకలకు వేలాది మంది భక్తులు తండోప తండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం నిర్వహించిన ఆర్‌కె స్ట్రాలో పాల్గొని ప్రముఖులకు కిట్టు యాదవ్ శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

### మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : కేంద్ర మాజీ మంత్రి సర్వే

మానసిక ప్రశాంతతకు దేవుళ్లనను పూజించాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో కంటోన్మెంట్ టిడిపి ఇన్‌ఛార్జి ముప్పిడి గోపాల్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బండారు దత్తాత్రేయను కలిసిన మహాలక్ష్మీరామన్‌గౌడ్

## దత్తాత్రేయకు బోనాలు శుభాకాంక్షలు తెలిపిన మహాలక్ష్మి

హైదరాబాద్, జులై 16 ప్రభాతవార్త: బోనాలు పండుగను పురస్కరించుకుని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ డివిజన్‌లో పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రామన్‌గౌడ్, నగర నాయకులు మహేష్, జాకి, జైస్వాల్, మల్లేష్, నర్సింగ్‌గౌడ్, బిందియా, సుజాత, పద్మ జా, సాయి, చైతన్య, అభిషేక్ పాల్గొ న్నారు. రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**మధురానగర్‌లో..**

మధురానగర్‌లోని నాగమాత ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దేవిప్ర విజయ్‌కుమార్

**యూసుఫ్‌గూడ..** మధురానగర్‌లోని నాగమాత ఆలయం వద్ద బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీకాంత్‌రెడ్డి, పంశీకిరణ్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవిప్రవిజయ్ కుమార్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో జిటియస్ దేవాలయం చైర్మన్ చిన్నరమేష్, ఆలయం అర్చకులు పురాణం సతీష్‌శర్మ, మధురానగర్ కమిటి సభ్యులు ప్రసాద్, మాజీ కార్పొరేటర్ శ్యామ్‌రామ్ ముదిరాజ్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

**జిటియస్ దేవాలయంలో..**

జిటియస్ దేవాలయం వద్ద అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న దేవాలయం చైర్మన్ చిన్నరమేష్

**యూసుఫ్‌గూడ..** తెలంగాణ సాంస్కృతి సాంప్రదా యాలకు అద్దం పట్టేవిధంగా ఉత్సవాలను అంగ రంగ వైభవంగా నిర్వహించుకోవడం అభినందనీ యమని జిటియస్ దేవాలయం చైర్మన్ చిన్నరమేష్ అన్నారు. ఆదివారం అమ్మవారి బోనాలు సందర్భంగా జిటియస్ దేవాలయంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని పురవీధులల్లో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిన్నరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్, కేశవ్‌నగర్‌లో బోనాల వేడుకలు

బోడుప్పల్, కేశవ్‌నగర్‌లో అమ్మవారికి బోనం సమర్పించేందుకు వెళుతున్న మహిళలు

హైదరాబాద్,జులై 16 ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల వేడుకలు ఆదివారం బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని కేశవ్‌నగర్‌లో వైభవంగా జరిగాయి. దీంతో కేశవ్‌నగర్ కాలనీలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆషాడమాసం చివరి ఆదివారం సాయిమారుతీనగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం కేశవ్‌నగర్‌లోని భక్తులు బృంధావన్‌కాలనీలోని పోచమ్మ దేవాలయానికి చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్**

**చిక్కడపల్

## అనాథలకు చేయూతనందించడమే లక్ష్యం
### -టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్

**కొడంగల్, జూలై 16 ప్రభాతవార్త :** తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులు,పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నట్లు తెలంగాణా విద్యావంతుల వేదిక (టీవీవీ) రాష్ట్ర కార్యదర్శి కె.రవీందర్‌గౌడ్ అన్నారు.ఆదివారం స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొడంగల్,బషీరాబాద్ మండలాల పరిధిలోని కొడంగల్, కొండారెడ్డిపల్లి, టేకుల్‌కోడ్,హస్నాబాద్,బషీరాబాద్ తదితర గ్రామాలకు చెందిన తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు శ్రీరామకృష్ణ సేవా సమితి తాండూర్,తెలంగాణా విద్యావంతుల వేదిక, కిసాన్‌బంధు, అమ్మానాన్న ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయా సేవా సమితి ప్రతినిధులు బాలకృష్ణ, గాజుల బస్వరాజ్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవీంద్రయాదవ్, ఎంఈఓ రాంరెడ్డి, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్,అన్నారం గ్రామ సర్పంచ్ టి.అనితపకీరప్పలు మాట్లాడుతు సేవా భావంతో గతకొన్ని సంవత్సరాలుగా తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు,పేద విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పండుగల సమయంలో నిత్యవసర సరుకులను అందిస్తు చేయూతనందించడం జరుగుతుందన్నారు.భవిష్యత్తులోను మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు.అనంతరం టేకుల్‌కోడ్‌కు చెందిన గణేష్,పూజ,శ్రావణి,బషీరాబాద్‌కు చెందిన సహరా, కొడంగల్‌కు చెందిన అక్షిత్‌కుమార్, రశ్మి,సాహితి,కొండారెడ్డిపల్లికి చెందిన నందిని, హస్నాబాద్‌కు చెందిన నవనీతలకు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో విశ్రాంత ఆర్‌ఐ మోహన్‌రెడ్డి, రామకృష్ణ సేవాసమితి కన్వీనర్ వెంకట్‌లతో పాటు టీవీవీ,పీఆర్‌టీయూ నాయకులు బాకారం చంద్రశేఖర్, సులేమాన్, శ్రీనివాస్‌రెడ్డి, పృథ్వీసింగ్, కిసాన్‌బంధు ప్రతినిధులు సతీష్,స్నేహ,ప్రబోధ్ అరుణ్, అమా మ్మ నాన్నా ఫౌండేషన్ ప్రతినిధులు వెంకట్రాములు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతలో యువత పాత్ర కీలకం

**కొడంగల్, జూలై 16 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ పటిష్టతలో యువత పాత్ర ఎంతో కీలకమని ఆ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు అన్నారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన యూత్‌కాంగ్రెస్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.భవిష్యత్తులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో యువత పాత్ర చాలా ముఖ్యమని అన్నారు.రానున్న ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి గెలుపు కోసం మరింత దృఢంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కొడంగల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిశ్రీనివాస్,ఉపాధ్యక్షులు సింగర్ నర్సింహా, ప్రధాన కార్యదర్శి రాజ్‌గోపాల్,కొడంగల్ నయ్యూం,బ్యాగరి నర్సింహా, దాము, రాము, తారా నాయక్, శంకర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, రాజేష్‌పటేల్, అసిఫ్, ఎన్‌ఎస్‌యూఐ అశోక్,వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన

**బొంరాస్‌పేట్, జూలై 16 ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికులు రోజుకో తీరులో ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేస్తున్నారు.ఆదివారం గ్రామపంచాయతీ కార్మికులు వినూత్నంగా బిక్షాటనతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.బొంరాస్‌పేట్ మండలంలో తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో చేపట్టాన సమ్మే కొనసాగుతుంది.సమ్మెలో భాగంగా ఆదివారం 11వ రోజు వినూత్న రీతిలో తుంకిమెట్ల,బొంరాస్‌పేట్ కూరగాయల సంత,దుకాణ సముదాయాల్లో బిక్షాటన చేవారు.ఈ సందర్భంగా మండల ఆక్షులు నర్సిములు మాట్లాడుతు గ్రామపంచాయతీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరిచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సుభాన్, సద్దాం, కమలమ్మ, బాబు, రాజు, శంకర్, శ్రీనివాస్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో బొంరాస్‌పేటలో బాబాసాహెబ్ విగ్రహావిష్కరణ

**బొంరాస్‌పేట్, జూలై 16 ప్రభాతవార్త:** బహుజన కులాలైన ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆధ్వర్యంలో బొంరాస్‌పేట్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని త్వరలో అవిష్కరించనున్నట్లు జిల్లా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు కొనింటి చంద్రయ్య స్పష్టం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.సమావేశంలో పలు ప్రజా సంఘాల నాయకులు స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులు విగ్రహావిష్కరణ ప్రణాళికను సిద్ధం చేశారు.మరో రెండు రోజుల్లో విగ్రహాన్ని తీసుకువచ్చి అందుకు స్థానిక అంబేద్కర్ సంఘం ఆర్థిక సహకారం సమీకరించినట్లు తెలిపారు.అవిష్కరణకు సంభందించి బహుజన కులాల ఐక్యతను చాటేలా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అద్యక్షులు రమేష్‌బాబు,ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అద్యక్షులు సూర్యానాయక్,అబ్దుల్ వాహెబ్,బాలు సింగర్, రాములు, శ్రీనివాస్, వెంకటయ్య, కిష్టయ్య, బాలయ్య, జనార్దన్ పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన బోనాల సంబురాలు

**జిల్లెడు చౌదరిగూడ, జులై 16,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలం లోని జిల్లెడు గ్రామంలో ఆదివారం నిర్వహించిన కోట మైసమ్మ బోనాల సంబురాలు అంబరానంటాయి. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరెగింపుగా వెళ్లి కోట మైసమ్మ దేవాలయం చుట్టు ప్రదక్షలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులుతీర్చుకున్నారు. తమ కుటుంబ సభ్యులు సుఖసంతోశాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. గ్రామస్తులు సంతోషంగా వుండాలని గ్రామ సర్పంచ్ బాబురావు అమ్మవారిని వేడుకున్నారు. వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సంతోషంగా వుండాలని, పంటలు బాగ పండాలని ఆమ్మవారికి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గిరిదర్ గోపాల్, శశిదర్, భరత్, ఎల్లేశ్వర్, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

## మైనారిటీ సెల్ మేడ్చల్ జిల్లా కార్యదర్శిగా రహమాన్

**ఘట్‌కేసర్, జూలై 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ జిల్లా మైనారిటీ కార్యదర్శిగా ఎంఎ.రహమాన్ నియమితులయ్యారు. ఈమేరకు టీపీసీసీ మైనారిటీ సెల్ చైర్మన్ షైక్ అబ్దుల్లా సోహిల్, మేడ్చల్ జిల్లా చైర్మన్ ఎండి.అబ్దుల్ రషీద్‌లు సంయుక్తంగా ఆయన నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన రహమాన్ కాంగ్రెస్‌పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తుండటంతో ఆయనను జిల్లా మైనారిటీసెల్ కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. తనకు జిల్లా మైనారిటీ విభాగం కార్యదర్శి పదవి ఇచ్చినందుకు రహమాన్ రాష్ట్ర, జిల్లా చైర్మన్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో మైనారిటీల సమస్యలపై పార్టీ ఆదేశాలతో అందరితో కలిసి పని చేస్తామని రహమాన్ పేర్కొన్నారు.

## సర్దార్‌పాపన్నగౌడ్‌కు 14వ వారం పూలమాల

**ఘట్‌కేసర్, జూలై 16, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ సర్దార్ పాపన్న చౌరస్తాలో ఆదివారం పూలమాల కార్యక్రమం నిర్వహించారు. బహుజనధీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు 14వ వారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఘట్ కేసర్ మున్సిపల్ కోఆప్షన్‌సభ్యులు పల్లె అరుణగౌడ్ విచ్చేసి పాపన్న విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాల సమరి ్పంచారు. విగ్రహావిష్కరణ నాటి నుంచి ప్రతి ఆదివారం పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాళ వేస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం సలహాదారులు బండారి శ్రీనివాస్‌గౌడ్, సార శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పల్లె మధుసూధన్‌గౌడ్, దేశం అభిమన్యగౌడ్, గౌడ సంఘ ం డైరక్టర్లు బండారి జగదీశ్వర్‌గౌడ్, అబ్బగోని నాగరాజుగౌడ్, మాజీ అధ్యక్షులు ఉట్కూరి శ్రీశైలంగౌడ్, కౌన్సి లర్ బండారి అంజనేయులు, మాజీ వార్డుసభ్యులు పోలగోని అంజయ్య, సంఘం సభ్యులు పల్లె విజయ్, సంజయ్, సురేశ్, ప్రదీప్, ఎల్.శ్రీనివాస్, నంబియార్, మధు, సదాశివులు, అంజనేయులు, భవానిసాగర్, శ్రీనివాస్, రాజేశ్, సునీల్, బాల్‌రాజ్, గణేశ్, శంకర్, బాస్కర్, ఆదిత్య, చేతన్, అజయ్, నితిన్, అజయ్, బింటూ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగికి సన్‌షైన్ ట్రస్ట్ ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, జూలై 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో ఆదివారం సైన్‌షైన్ చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో బ్లడ్ క్యాన్సర్ రోగికి ఆర్థికసాయం చేశారు. నాగారంకు చెందిన తపేంద్ర కుమారుడు విజయ్‌కుమార్ బ్లడ్‌క్యాన్సర్‌తో భాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వాచ్‌మెన్‌గా పనిచేసే తపేంద్ర ఆర్థికంగా పేదవాడు కావడంతో అతని కుమారుడికి సరైన చికిత్సచేయించలేక పోతున్నాడు. ఈవిషయం తెలుసుకున్న సైన్‌షైన్ ట్రస్టు అధ్యక్షులు వై.సుందర్‌రావు, సభ్యులు అతనికి రూ.11,500లు ఆర్థిక సాయంగా అందజేశారు. తన కుమారుడికి చికిత్సకు ఆర్థికసాయం అందించిన ట్రస్టుకు తపేంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ట్రస్టు ప్రధానకార్యదర్శి శ్రీకాంత్, సభ్యులు మహేశ్, ఆల్వ వీరారెడ్డి, వరికుప్పల లింగస్వామి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోనాల పండుగ..భక్తుల పూజలు

**ఘట్‌కేసర్, జూలై 16, ప్రభాతవార్త:** మండలంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా జరుపుకునే ఆషాడం బోనాలు సికింద్రాబాద్ మహాంకాళీ జాతర తర్వాత వచ్చే ఆదివారం ఇక్కడ జరుపుకోవడం అనవాయితీగా వస్తోంది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్, బొక్కోగూడ, చందుపట్లగూడలో బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. గ్రామదేవతలు పోచమ్మ, చిత్తారమ్మ, ఎల్లమ్మ, మైసమ్మల ఆలయాలకు రంగులు వేసి మామిడి, వేప తోరణాలు విద్యుత్ లైట్లతో అలంకరించారు. ప్రజలు మేకలు, కోళ్లు అమ్మవార్లకు బలిఇచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు. డప్పుశబ్దాలతో బోనాలను ఊరెగింపుగా తీసుకువెళ్లి అమ్మవార్ల నైవేధ్యం సమరి ్పంచారు. కొన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి అండాలు, కొమ్ముగోని రమాదేవి మహిపాల్, బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి దంపతులు బోనాలు సమర్పించి అమ్మవార్లకు వడిబియ్యం పోశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ శేఖర్, మాజీ సర్పంచ్ ఎం.వెంకటేశ్, మాజీ ఎంపిటిసి జె.రమేశ్, మాజీ వార్డు సభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, విబి.వెంకట్‌నారాయణ తదితరులు అమ్మవార్లను దర్శించుకున్నారు.

**అమ్మా సల్లంగా చూడు తల్లి ..**

**పెద్దేముల్, జూలై 16, ప్రభాతవార్త:** అమ్మా సల్లంగా చూడు మైసమ్మ తల్లి అంటు గ్రామ ప్రజలు అమ్మవార్లకు బోనమెత్తారు. ఆషాడ మాసంను పురస్కరించుకొని ఆదివారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌లో కట్ట మైసమ్మ, రక్తమైసమ్మకు మహిళలు పెద్దఎత్తున బోనాలతో ఊరెగింపుగావెళ్లి ఆలయాల ప్రదక్షినలు చేశారు. అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మా పిల్ల పాపలను సల్లంగా చూడాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవార్లను వేడుకున్నారు. డప్పు దోలు వాయిద్యాల చప్పుళ్ళకు శివసత్తులుపూనకాలతో ఊగిపోయారు. ఆషాడ మాసం సందర్భంగా నిర్వహించిన బోనాల కార్యక్రమంతో మంబాపూర్‌లో పండుగ వాతవరణం నెలకొంది.

**వైభవంగా పెద్దమ్మ తల్లి రథోత్సవం**

**కొడంగల్, జూలై 16ప్రభాతవార్త :** ముదిరాజ్‌లు పవిత్రంగా కొలిచే పెద్దమ్మతల్లి ఫలహారబండి(రథోత్సవం) వైభవంగా కొనసాగింది. అషాడమాసంను పురస్కరించుకొని తాలూకా ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పెద్దమ్మతల్లి ఫలహారబండి ఊరెగింపులో పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.కొడంగల్ పట్టణంలోని తెలంగ్‌వాడీలోని ముదిరాజ్ భవన్‌లో పెద్దమ్మ తల్లి విగ్రహానికి ముదిరాజ్ సంఘం పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడే అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజల అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి రథం ముందు పోతరాజుల విన్యాసాలు,కోలాటాలు,భజనలు,మహిళల బొడ్డెమ్మలు తదితర ఆటాపాటలు,పటాసుల మోతతో ముదిరాజ్‌లు హోరెత్తించారు.అంతకుముందు కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్‌చెర్మేన్ ఉషా రాజేందర్‌లు పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు.అనంతరం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ తదితరులు పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు బి.వెంకటయ్య, కూర వెంకటయ్య, డీవీ.నరేష్‌రాజ్, డి.వెంకటయ్య, ముదిగంట్ల క్రిష్ణ, డి.బాల్‌రాజ్, కాంసన్‌పల్లి కిష్టయ్య, బొంబాయి కుర్మయ్య, చెట్టుకింది సాయిలు, చింతకాయల బాలయ్య, అంగడిరచూర్ సర్పంచ్ గోవిందులతో పాటు నియోజకర ్గంలోని ఆయా మండలాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో...**

**ఘట్‌కేసర్, జూలై 16,ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామదేవతలు చిత్తారమ్మ, పోచమ్మ దేవాలయాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. ఎన్‌ఎఫ్‌సీనగర్, చందుపట్ల గూడ, బొక్కోగూడలో ప్రజలు డప్పు శబ్దాలతో బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవార్లకు నైవేధ్యం సమర్పించారు.మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్ముగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, బండారి అంజనేయులు గౌడ్ అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేయగా ఆలయ కమిటీ అధ్యక్షులు మెడబోయిన వెంకటేశ్ వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఇంద్రా రెడ్డి, మాజీ ఎంపిటిసి జంపాల రమేశ్, మాజీ వార్డు సభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, విబి.వెంకట్‌నారాయణ, 2వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు జనగామ యాదగిరిరావు, అనూష,నాయకులు బొక్క విష్ణువర్దన్‌రెడ్డి, వరికుప్పల లింగస్వామి, రాజేశ్, ప్రణయ్, బాబురావు, శేఖర్ పాల్గొన్నారు.

**తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల ఉత్సవాలు**

**ఘట్‌కేసర్, జూలై 16, ప్రభాతవార్త:** బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిలు అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో ఆదివారం జరిగిన ఆషాడమాసం బోనాల పండుగలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామదేవతల ఆలయాలను వారు స్థానిక నాయకులతో కలిసి సందర్శించి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా సన్మానించారు. గ్రామంలో ప్రజలు డప్పుశబ్దాలతో బోనాలను ఊరెగింపుగా తీసుకువెళ్లి గ్రామదేవతలకు ప్రదక్షణలు చేసి నైవేధ్యం సమరి ్పంచి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బ్లిబాక్ అధ్యక్షుల వేముల మహేశ్‌గౌడ్, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, మంచాల సుధాకర్, మాజీ వార్డుసభ్యులు పసులాది నర్సింగ్‌రావు, మెట్టు రమేశ్, గుర్జకుంట నర్సింహ్మ, నాయకులు బిలకంటి దావిద్‌రెడ్డి, పులకంటి రాజశేఖర్‌రెడ్డి, క్రాంతికుమార్, నాగేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**యాలాల మండలంలో...**

**యాలాల, జూలై 16, ప్రభాతవార్త :** ఆశాఢ మాసం చివరి రోజు సందర్భంగ ఆదివారం యాలాల మండల కేంద్రంతోపాటు రాఘవాపూర్ గ్రామల్లో బోనమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి.యాలాల మండల కేంద్రంలో గ్రామ సర్పంచు సిద్రాల సులోచనా, మాజి జడ్పీటిసి సభ్యులు సిద్రాల శ్రీనివాస్,జడ్పిటిసి సంధ్యారాణిల ఆధ్వర్యంలో బోనాలఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామంలో ఉదయం నుంచే మహిళలు బోనాలను ఏర్పాటు చేసుకున్నారు.మధ్యాహ్నం నుంచి మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో బోనాలను ఊరేగింపుగా గ్రామ పుర వీధుల గుండా అమ్మవారి దేవాలయానికి భయలు దేరాయి.పోతు రాజుల ఆట పాటలు చూపరులను ఆకట్టుకున్నాయి. భ్యాండు మేళాలతో గ్రామస్తులు ఆటలతో ఎంతో ఉత్సాహంగా ఆలయానికి చేరుకున్న బోనాలు నైవేద్యాలు సమర్పించారు.అనంతరం అమ్మవారి సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.భారీ వర్షంలో కూడా మహిళలు బోనాలు ఎత్తుకొని అత్యంత భక్తితో అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు.దాంతో పాటు మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో కూడా బోనమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. సర్పంచు కుటీంభికులు అమర్నాథ్‌రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు ఊరేగింపులో పాల్గొన్నారు. యాలాల యువకులు,మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలు పెరుగుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎల్ డైరెక్టర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

**మేడ్చల్ పూజలు నిర్వహించిన మంత్రి మల్లారెడ్డి**

**మేడ్చల్, జూలై 16, ప్రభాతవార్త :** మండలంలోని గ్రామాల్లో, మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని పలుఆలయాల్లో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు కాలనీల్లో నిర్వహించిన అమ్మవారి బోనాల సందర్భంగా ప్రజలు ఉదయం నుంచే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని 5వ వార్డులో అమ్మవారి బోనాల సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ సంఘాల సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్
### నెల్లిగడ్డతండాలో తాగునీటి కోసం తండావాసుల తంటాలు
### వ్యవసాయ బోరుబావుల నుంచి నీటిని తెచ్చుకుంటున్న గిరిజనులు
### పట్టించుకోని ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు !

**పెద్దేముల్, జూలై 16, ప్రభాతవార్త:** నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్ కావడంతో ఆయా గ్రామాలలో తాగునీటి కోసం తంటాలు పడుతున్నారు. అయితే కొన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీరు తప్పా తాగు నీటి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు. దీంతో ఆయా గ్రామాలలో తాగునీటి కోసం ఇబ్బందులు తప్పడంలేదు. అందుకు ఉదహరణగా పెద్దేముల్ మండలంలోని కొండాపూర్ అనుబంధ గామమైన నెల్లిగడ్డతాండాలో గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్ కావడంతో తాగునీటి కోసం తాండావాసులు అల్లాడుతున్నారు. ఇంతకుముందు కొండాపూర్ గ్రామం నుంచి నెల్లిగడ్డతాండాకు వాటర్ ట్యాంక్ ద్వారా నీటి సరఫరా అయ్యేది, ప్రస్తుతం ఆ ట్యాంకు ద్వారా కొండాపూర్ గ్రామానికి నీటిని వదులుతున్నారు. అయితే నెల్లిగడ్డతాండాకు ప్రత్యామ్నాయం ఏమి ఏర్పాటు చేయకపోవడంతో తాగునీటి కోసం తాండావాసులు అరిగోస పడుతున్నారు. తాండా శివారులోని వ్యవసాయ బోరుబావుల వద్ద నుంచి నీటిని తెచ్చుకుంటు కాలం గడుపుతున్నారు. కిలోమీటర్ల దూరము నడుచుకుంటు వెళ్ళి నీటిని తెచ్చుకోవడంతో ఇబ్బందులు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్న సంబందిత అధికారులు ప్రజాప్రతినిధులు అటువైపు కన్నెత్తి చూడక పోవడంతో గిరిజనులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వర్షాకాలంలోనే తాగునీటి కోసం ఇన్ని ఇబ్బందులు పడుతుంటే మునుముందు ఏ పరిస్థితి దాపురి స్తుందోనని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నెల్లిగడ్డతాండాకు తాగునీరు సరఫరా అయ్యేటట్లు చూడాలని, లేనిచో పెద్దఎత్తున ఆందోళన చేవడతామని తండావాసులు హెచ్చరించారు.

## గ్రామంలో మౌలిక వసతులు కల్పన : సర్పంచ్

**షాబాద్, జూలై 16, ప్రభాతవార్త :** ప్రజలకు అనుగుణంగా గ్రామంలో మౌళిక వసతులు ఏర్పాటు చేసి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తున్నట్లు పెదవేడు గ్రామ సర్పంచ్ గౌండ్ల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఆదివారం పెదవేడు గ్రామపంచాయతీ పరిధిలోని పెదవేడుతాండలో ఎల్‌ఈడీ వీధిలైట్లను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామంలో ప్రజలకు అనుగుణంగా మౌళిక వసతులు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారిగా పూర్తి చేశామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్థులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి
### రాష్ట్రష కోశాధికారి శాంతికుమార్

**దౌల్తాబాద్, జూలై 16 (ప్రభాతవార్త) :** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కోషాధికారి శాంతికుమార్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో బీజేపీ కొడంగల్ నియోజకవర్గ నాయకులలు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పని చేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు పూనంచంద్‌లాహోటి, మదన్, బస్వరాజ్, కూరవెంకటయ్య, నర్సిములు, రాములు, సతీశ్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, జులై 16,ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ నాయకత్వంలో కులమతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆషాడం మాసం బోనాల పండుగను పురస్కరించుకొని పటాన్‌చెరువు మండలం

మాట్లాడుతున్న డాక్టర్ మార్త రమేష్

## పద్మశాలీల ఆత్మీయసభను విజయవంతం చేయాలి

**పద్మశాలి అడహక్ కమిటీ సభ్యుడు డాక్టర్ మార్త రమేష్**

**హుస్నాబాద్, జూలై 16 ప్రభాతవార్త :** అత్యధిక జనాభా కలిగిన పద్మ శాలీలకు చట్టసభల్లో రాజకీయ ప్రాధాన్యం దక్కలేదని పద్మశాలి అడ్‌హక్ కమిటీ సభ్యులు, నిమ్స్ ఆసుపత్రి కో ఆర్డినేటర్ డాక్టర్ మార్త రమేష్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లోని శివభక్త మార్కండేయ దేవాలయం లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల జనాభా నిష్పత్తిన దామాషా పద్ధతిన చట్టసభల్లో స్థానం కల్పించలేదన్నారు. కేవలం రాజకీయ పార్టీలు పద్మశాలీలను ఓటర్లుగానే వినియోగించుకుంటూ పబ్బం గడుపుకుంటున్నాయని విమర్శించారు. రాజ కీయంగా బలమైన శక్తిగా ఎదిగి చూపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంద న్నారు. ఆగస్టు 13న కోరుట్ల పట్టణంలో నిర్వహించే పద్మశాలి ఆత్మీయ సమ్మేళనానికి పద్మశాలీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ఇంజినీరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు దీకొండ పద్మనాభం, హైదరాబద్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ సభ్యులు గొల్ల నరేందర్, పద్మశాలి ప్రముఖులు గాజుల భగవాన్‌నేత, వడ్డేపల్లి బాలయ్య, వడ్డేపల్లి రాజేశం, చింతకింది శ్రీనివాస్, వంగర మల్లేశం, దేవులపల్లి మార్కండేయ, వేముల రాజేశం, దూడం నాగభూషణం, గుల్లపల్లి కనకయ్య, వెల్దండి నాగభూషణం, ప్రముఖ న్యాయవాది దీకొండ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ నూతన సిఐగా బి.రాజు

ఎమ్మెల్యే మాణిక్యరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఐ బి.రాజు

**జహీరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణ నూతన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా బి.రాజు నియమితులయ్యారు. సీఐ రాజు శనివారం సీఐ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాణిక్యరావు క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకం గా కలిశారు. ఇక్కడ సీఐగా పనిచేసిన తోట భూపతి డీజీపీ ఆఫీస్‌లో రిపోర్ట్ చేస్తారు. నూతన సీఐగా నియమితులైన బి.రాజు సంగా రెడ్డి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి జహీరాబాద్ సీఐగా బదిలీపై వచ్చారు.

## బిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షుడిగా రమేష్‌యాదవ్

నియామకం పత్రం అందుకుంటున్న రమేష్‌యాదవ్

**బెజ్జంకి, జూలై 16, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన కల్లూరి రమేష్ యాదవ్‌ను నియ మించినట్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అదివారం పార్టీ కార్యాలయంలో కల్లూరి రమేష్ యాదవ్‌కు నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బీసీ సెల్ మండల అధ్యక్ష పదవికి నియమించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పాకాల మహిపాల్ రెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతనికి కృషి చేస్తాన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్ యూనియన్ మండల అధ్యక్షుడిగా శివకుమార్‌గౌడ్

**కొహేడ, జూలై 16, ప్రభాతవార్త:** కార్ యూనియన్ ఎన్నికల్లో మండల కేంద్రంలోని పూసవేర్ల సంఘం భవనంలో యూనియన్ సభ్యులు ఓటింగ్ పద్ధతిలో నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. కార్ యూనియన్ మండల అధ్యక్షుడిగా బొమ్మగాని శివకుమార్‌గౌడ్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి గా గూళ్ల సతీష్, కోశాధికారిగా గద్దల రమేష్, ప్రచార కార్యదర్శిగా బస్వ రాజు రాజశేఖర్ ఎన్నికయ్యారు. అలాగే కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## భారీ కాన్వాయ్‌తో తెలంగాణ భవన్‌కు తరలివెళ్లిన నరోత్తం

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నరోత్తం, అనుచరులు

**జహీరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** ఇటీవలే సిఎం కెసిఆర్ సమక్షం లో బిఆర్ఎస్‌లో చేరిన జహీరాబాద్‌కు చెందిన వై.నరోత్తం అనుచరులను చేర్పించేందుకు ఆదివారం జహీరాబాద్ నుండి భారీ కాన్వాయ్‌తో తెలం గాణ భవన్‌కు తరలివెళ్లారు. తెలంగాణ భవన్‌లో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు సమక్షంలో నియోజకవర్గంలోని పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లో చేరనున్నారు. ఈ సందర్భంగా వై. నరోత్తం డిసిఎంఎస్ ఛైర్మన్ ఎం.శివకుమార్, పరిశ్రమల ఛైర్మన్ ఎండి తన్వీర్‌లు జహీరాబాద్‌లో వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తన అనుచరులతో భారీ కాన్వాయ్‌తో హైదరాబాద్ తరలివెళ్లారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో వివిధ వార్డులలో ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవాలలో కాంగ్రెస్ నాయ కులు పాల్గొని పూజలు నిర్వహించారు. రాంనగర్‌లో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.భీమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల లో ఎంపిపి ఎన్.గిరిధర్‌రెడ్డి, నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖండెం నరసింహులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి.నరసింహారెడ్డి, న్యాల్కల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శక్లపర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కొల్చారంలో బోనాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న మహిళలు



శివ్వంపేటలో పూజల్లో పాల్గొన్న కొడకంచి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబసభ్యులు

పెద్దశంకరంపేటలో బోనాల ఊరేగింపు దృశ్యం

# వైభవంగా బోనాల పండుగ సంబరాలు

దోసపల్లిలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**కొల్చారం, జూలై 16 ప్రభాతవార్త:** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం బోనాల పండుగను ఘనం గా నిర్వహించారు. శివాలయం నుండి గ్రామంలోని పుర వీధుల గుండా బోనాల ఊరేగింపు ప్రారంభించారు. ఈ సందర్భంగా శివసత్తుల నృత్యం, డోలు చప్పుళ్లు, పోత రాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య కొల్చా రంలో మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి పోచమ్మ, దురమ్మ లకు సమర్పించి పూజలు చేసి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, అంటు రోగాలు ప్రబలకుండా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. కార్యక్రమంలో కండక్టర్ జూలకంటి సంగమేశ్వర్, సర్పంచి కరెంట్ ఉమాదేవిరాజా గౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు పాల్వంచ అరుణ కృష్ణా గౌడ్, నాగూరి మనోహర్, చింతల శేఖర్, కారోబార్ వడ్ల ప్రభాకర్, మాజీ ఉప సర్పంచి చౌరిగారి చిన్న రాములు, ఆశన్నగారి కిష్టయ్య, ఆశన్నగారి అంజం, గ్యాస్ కృష్ణ, సోర సుదర్శన్, లంబాడి శ్రీనివాస్, కిరణ్‌గౌడ్, చౌరిగారి భాస్కర్, రాజేందర్‌గౌడ్, ముత్యం అనిల్‌కుమార్, పెద్ద పురం రమేష్, పెద్దపురం అశోక్, జె.రాజు, నరేందర్ రెడ్డి, కుమ్మరి నాగరాజు, గుండు లక్ష్మీనారాయణ, తమ్మలి సంతోష్‌కుమార్, నవీన్, ముత్యపు రఘు, దేవన్నగారి శేఖర్, సోర భూమేష్, పట్లోరి నర్సింలు, అశోక్‌గౌడ్, శివకుమార్‌గౌడ్, దొంకెన మల్లేష్, నాగయ్య, చంటయ్య, నాగేందర్, రాజాగౌడ్, సత్యనారాయణ, లక్ష్మీ నారాయణ, మహళలు, గ్రామ ప్రజలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

**శివ్వంపేట మండలంలో...**

**శివ్వంపేట, జూలై 16 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఆషాఢ బోనాల పండుగ సంబరాలను ప్రజలందరూ వైభవంగా జరుపుకున్నారు. మధ్యాహ్నం నుండి రాత్రివరకు శివ్వంపేటతోపాటు వివిధ గ్రామాల్లో దేవతలకు బోనాలు సమర్పించారు. మహిళలు నూతన వస్త్రాలతో ధరించి నెత్తిన బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి బోనాలు సమర్పించడమే కాకుండా ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచి స్రవంతి నవీన్‌గుప్త, బీఆర్ఎస్ పార్టీ యువనేత కొడకంచి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు తదతర ముఖ్యులు గ్రామ దేవతల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ రవికాంత్‌రావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

**పెద్దశంకరంపేట...**

**పెద్దశంకరంపేట, జూలై 16 ప్రభాతవార్త:** ఆషాఢ మాసం పురస్కరించుకొని పెద్దశంకరంపేటలోని గడికోట మహాకాళి దుర్గామాత అమ్మవారికి ఆదివారం మహిళలు, భక్తులు బోనాల ఉత్సవాలను వైభవంగా జరుపుకున్నారు. శ్రీసరస్వతి శిశుమందిర్ నుండి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని భాజా భజంత్రీలతో, శివసత్తుల నృత్యాలతో, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా గడికోటకు చేరుకొని అమ్మవారికి బోనాలను సమర్పించారు. పోతు రాజుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉదయం శ్రీసరస్వతి శిశుమందిర్ నుండి గడికోట వరకు అమ్మవారి చిత్రపటం, తొట్టెలను ఊరేగింపుగా తీసుకువెళ్లి గడికోట లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచి అలుగుల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, ఉప సర్పంచి రశరథ్, నాయకులు గ్రామ పెద్దలు వేణుగోపాల్‌గౌడ్, అన్నారం సత్యనారాయణ, గంగారెడ్డి, కుమ్మరి మల్లేశం, రవి వర్మ, పున్నయ్య, లక్ష్మణ్, చాకలి నారాయణ, అధిక సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

**మనూరు మండలంలో...**

**మనూరు, జూలై 16 ప్రభాతవార్త:** మండలపరిధిలోని దోసపల్లి గ్రామంలో ఆషాడ మాసం బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామ దేవతలకు గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో ఉదయం యజ్ఞంతోపాటు సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహిం చారు. సాయంత్రం గ్రామ దేవతలకు ఆషాడమాస బోనాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

బోడుప్పల్, కేశవ్‌నగర్‌లో అమ్మవారికి బోనం సమర్పించేందుకు వెళుతున్న మహిళలు

## బోడుప్పల్, కేశవ్‌నగర్‌లో బోనాల వేడుకలు

**హైదరాబాద్, జూలై 16 ప్రభాతవార్త :**

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయా లకు ప్రతీకగా నిలిచిన బోనాల వేడు కలు ఆదివారం బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని కేశవ్‌నగర్‌లో వైభవంగా జరిగాయి. దీంతో కేశవ్‌నగర్ కాలనీలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆషాడమాసం చివరి ఆదివారం సాయి మారుతీనగర్‌లోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం కేశవ్‌నగర్‌లోని భక్తులు బృందావన్‌కాలనీలోని పోచమ్మ దేవాలయానికి చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కలెక్టర్ కార్యాలయంలో పనిచేయని లిఫ్టు

**కొండపాక, జూలై 16, ప్రభాతవార్త :** కలెక్టర్ కార్యాలయంలో లిఫ్టు ఉన్న పలితం సున్న అన్న చందంగా లిఫ్టు పనితీరు మారిపోయింది. అదెదో మర మ్మతు పనులుండి నిలివేసారు అనుకుంటే పొరపాటే.. అది అంత సక్రమండా పని చేస్తుండగానే దాని సేవలను నిలిపి వేయడం ఆశ్చర్యనికి గురి చేస్తుంది. దుద్దుడ శివారులో నిర్మించిన కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారి(డిపిఆర్ఒ) కార్యాలయం పక్కనున్న లిఫ్టును అధికారులు పని చేయ కుండా నిలిపి వేశారు. పై రెండంతస్తుల్లో ఉన్న కార్యాలయాలకు వివిధ రకాల పనుల మీద వచ్చిన వారు వెళ్లడానికి అయా కార్యాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది వెళ్లడానికి ఏర్పాటు చేసిన లిఫ్టును ఓ అధికారి పని చేయకుండా నిలిపి వేయడంతో పై రెండంతస్తుల్లో ఉన్న కార్యాలయలకు వెళ్లె వారు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కలెక్టర్ కార్యాలయం ప్రారంభించిన తర్వాత వారం రోజులకే లిఫ్టును పనిచేయకుండా నిలిపి వేశారు. ఎదో లిఫ్టు మరమ్మతు ఉండి కాకుండా పని చేస్తుండగానే నిలిపి వేయడంపట్ల ఉద్యోగులు, వచ్చిపోయే వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సంబందిత అధికారులు వెంటనే స్పందించి లిఫ్టు సౌకర్యం పునరుద్దారించాల్సిన అవసరం ఉంది.

## ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**చిన్నశంకరంపేట, జూలై 16, ప్రభాతవార్త:**

ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులకు రాయితీపై బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విలేజ్ బస్ ఆఫీసర్ ప్రసన్న కుమార్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని జంగరాయి గ్రామంలో వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం అని, తక్కువ ధరకే పెళ్లిల్లకు బస్సులను అద్దెకు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచి జ్యోతి, నాయకులు గోపాల్‌రెడ్డి శ్రీనివాస్, ప్రభాకర్, లక్ష్మీపతి, బాగారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జంగరాయిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న దృశ్యం

## బహిరన్‌దిబ్బలో సిసి రోడ్ల పనులు ప్రారంభం

**అల్లాదుర్గం, జూలై 16 ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండల పరిధిలోని బహిరన్‌దిబ్బ గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులతో ఆదివారం నూతన సీసీ రోడ్డు పనులను గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు గాను గ్రామంలోని పలు కాలనీల్లో ఎస్‌డీఎఫ్ నిధులతో పనులను ప్రారంభించారు. దీంతో గ్రామంలో నెలకొన్న రోడ్లన్నీ సీసీ రోడ్లు కావడంతో పలు కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ఈ రోడ్లన్నీ వర్షం పడితే చాలు బురదమయంగా ఉండేవని, దాంతో మురికి నీరు నిల్వ ఉండి దోమలు వ్యాపించి గ్రామస్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కునేవారన్నారు. ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా సీసీ రోడ్లను వేయడంతో రోడ్లన్నీ బాగైనట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నాగిశెట్టి, ప్రభు, పి. నర్సింలు, నర్సప్ప, తదితర నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పనే లక్ష్యం

**చిన్నశంకరంపేట, జూలై 16, ప్రభాతవార్త:** గ్రామీణ యువతకు, మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఆర్వీ స్వచ్ఛంధ సంస్థ పనిచేస్తుందని వ్యవస్థాపకులు గోపిచంద్ చౌదరి, అరుణశ్రీలు తెలిపారు. ఆదివారం మండల పరిధి ఖాజాపూర్ తండా, రామాయపల్లిలో పాత బట్టలను తిరిగి పర్యావరణ పరిరక్షణకు వీలుగా ఉపయోగించే విదానంపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికి శిక్షణ తరగతులు నిర్వహిస్తా మన్నారు. అవసరమైన ముడిసరుకును సైతం అందించి ఉపాధి కల్పిస్తామ న్నారు. తండాకు చెందిన దనావత్ రజిత ఇటీవల ఇంటర్ పూర్తి చేసింది. వైద్యురాలు కావాలని లక్ష్యం ఉన్నప్పటికి ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇంటి వద్దనే ఉంటుంది. ఈ విషయాన్ని సానీక్ష ఫౌండేషన్ చైర్మన్ శివ వారి దృష్టికి తీసుకెళ్లగా నీట్ కొచింగ్ ఇప్పించి వైద్యురాలు అయ్యేవరకు ఖర్చును భరిస్తామని హామినిచ్చారు. కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థ సభ్యులు మహేష్, భాను,స్వరూప,సాయి,రజిత గ్రామస్థులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, జూలై 16, ప్రభాతవార్త:** మండల పరిది కామారం గ్రామానికి చెందిన భాజాపా నాయకుడు మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడగ ఆసుపత్రిలో చికిత్స పోంది ఆదివారం ఇంటికి వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న జై భారత్ సేవా సమితి అధ్యక్షుడు రాజు బాధిత కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. సభ్యులు అశోక్,శ్రీనివాస్,అశోక్, వెంకన్న, వనం నర్సింలు, దశరథ్ పాల్గొన్నారు.

## మంజీరా విద్యాలయంలో బోనాల సంబరాలు

**అలరించిన విద్యార్థుల వేషదారణ**

**రామాయంపేట, జూలై 16, ప్రభాతవార్త:**

రామాయంపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో ఆషాడ మాసం సందర్భంగా బోనాల పండుగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయులు బోనాలను అలంకరించి పూజలు నిర్వహించి, అమ్మవారికి సమర్పించారు. విద్యార్థి,విద్యార్థులు ఆట,పాటలతో, నృత్యాలతో పండగ వాతావరణాన్ని తలపించేలా చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, పండగల వెనుక ఉన్న అంతరార్థాన్ని వివరించారు.

బోనాల జాతర సందర్భంగా విద్యార్థుల వేషాధారణ

## భక్తులతో కిటకిటలాడిన నల్లపోచమ్మ దేవాలయం

**మనూరు, జూలై 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామ శివారులోగల నల్లపోచమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. ఆదివారం దూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో భక్తులతో కిటకిలాడింది.ఆషాడమాసం సందర్భంగా నల్లపోచమ్మ తల్లికి భక్తులు పూజలు నిర్వహించి మొక్కులనుచెల్లించుకున్నారు. పూజరులు భక్తులకు పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చ కులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, రమేష్‌రెడ్డి, శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు, నోటు పుస్తకాల పంపిణీ

**గుమ్మడిదల, జూలై 16, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహంలో శనివారం స్థానిక సర్పంచ్ నర్సింహారెడ్డి, జడ్పీటిసి కుమార్‌గౌడ్ పాల్గొని వారి చేతుల మీదుగా విద్యార్థులకు బెడ్ షీట్ కార్పెట్లు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహా రెడ్డి, జడ్పీటిసి కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పిల్లలు ఉన్నది శిఖరాలకు ఎదగా లని తల్లిదండ్రులకు చదువు చెప్పిన అధ్యాపకులకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వసతి గృహం అధికారి రవితేజ, సిబ్బంది, గ్రామస్తులు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుస్నాబాద్‌లో 10కె రన్

**హుస్నాబాద్, జూలై 16,ప్రభాతవార్త :** హుస్నాబాద్ రన్నర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నేడు(సోమవారం) ఉదయం 6 గంటలకు రన్నింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రన్నింగ్ అసోషియేషన్ ప్రకటంచింది. ఈ కార్య క్రమంలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. పురుష, మహిళలకు వేర్వేరుగా బహుమతులను ప్రథమ, ద్వితీయ నగదు బహుమతులను సిద్దిపేట పోలీస్ కమిషనర్‌చే అందించనున్నట్లు చెప్పారు. హుస్నాబాద్ ఏసె ప్రాంతం నుండి జనగామ హోటల్ వరకు పరుగు తీసి తిరిగి ఏసె ప్రాంతానికి చేరుకోవాలని నిర్వాహకులు పూచించారు. కార్య క్రమానికి కమిషనర్, ఎస్‌బి సిఐ రఘుపతిరెడ్డి పాల్గొంటున్నట్లు చెప్పారు.

## రోడ్డు పనులను పరిశీలిస్తున్న రోషన్‌రెడ్డి

**నారాయణఖేడ్, జూలై 16 ప్రభాతవార్త:** పంచగామ కమాన్ నుంచి బోరంచ, రాణాపూర్, తుమ్మూరు రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్ల 25 లక్షలు మంజూరయ్యాయి. ఆదివారం రోడ్డు పనులను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తనయుడు ఎం.రోషన్‌రెడ్డి జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట కల్హేర్ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, నియోజకవర్గ కరుమ సంఘం ఉపాధ్యక్షులు మల్‌గోండ తదితరులు ఉన్నారు.

## బిఎస్‌పి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**ఖేడ్ నియోజకవర్గ అధ్యక్షుడు పుష్పల అశోక్**

**నారాయణఖేడ్, జూలై 16 ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేదీన హైదరా బాద్‌లో తలపెట్టిన బీఎస్పీ సమావేశాన్ని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు పుష్పల అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆది వారం ఆయన బానాపూర్ గ్రామంలో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ సమావేశం ఏర్పాటు చేశా రని అన్నారు. హైదరాబాద్‌లోని బీఎస్పీ కార్యాలయంలో పార్టీ కార్యక్రమాల పై చర్చించడం జరుగుతుందన్నారు. పార్టీ, దళిత సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బీఎస్పీ జిల్లా ఇన్‌ఛార్జిగా నటరాజు మొదటి సారిగా నారాయణఖేడ్‌కు రావడంతో ఆయనకు పూలమాల శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బానాపూర్ గ్రామంలోని ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పార్టీ ఇంచార్జి పండరి, బీమన్న, జనరల్ సెక్రటరీ డేవిడ్, శంకర్, మండల అధ్యక్షులు శంకర్, రాము, తుకారం, మోహన్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అశోక్‌కుమార్

## కోనాయిపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో చోరీ

**నంగునూర్, జూలై 16,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ సెంటిమె ంట్ ఆలయ మైన మండల పరిధిలోని కోనాయిపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం చోరీ జరిగింది. ఆలయంలోని హుండిని పగలగొట్టి రూ.25 వేలు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు, పోలీసులు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు రాజగోపాల్‌పేట పోలీసులు కేసు నమోదు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవి రవీందర్

**కొండపాక, జూలై 16, ప్రభాతవార్త**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతాంగనికి 3 గంటలే కరంటు ఇస్తామని చెప్పి రైతులకు దొరికిపోయిన మల్కాజ్‌గిరి ఎంపి, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతాంగానికి వెంటనే క్షమా పణ చెప్పాలని కొండపాక ఎంపిపి ఉపాధ్యక్షుడు, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన కుకునూరుపల్లిలో సర్పంచులు బచ్చలి మహిపాల్, మల్లమారి రవీందర్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కరంటు విషయంలో తన మాటలను కప్పిపుచ్చు కొవడానికి సీఎం కేసీఆర్, మంత్రి హారీష్‌రావు లపై చేసిన వ్యాఖ్యలు అకాశం పై ఉమ్మి వేసినట్లుగా ఉందన్నారు.. ఓటుకు నోటు

కుకునూరుపల్లిలో మాట్లాడుతున్న నాయకులు

కేసులో పట్టుబడ్డ రేవంత్‌రెడ్డి అలోచించి మాట్లా డడం నేర్చుకోవాలని హితవు పలికారు. తెలంగాణ రైతాంగనికి కరంటు ఇవ్వడం పై ఆయన చేసిన తప్పిదవు మాటలను తన సొంత పార్టీ పెద్దలే తనను వ్యతిరేకిస్తున్నారే విషయం గ్రహించాలని సూచించారు. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ మళ్లీ పోటీ చేస్తారా అంటున్నావు ఒక్క గజ్వేల్ మాత్రమే కాదు సిద్దిపేట, మెదక్, కరీంనగర్, మహబుబ్‌నగర్‌లలో పోటీ చేసి గెలుపొందారు అది మారిచిపోయావా అని ప్రశ్నించారు. కొడంగల్ ఓటర్లు నిన్ను ఎన్నిక ల్లో తిరస్కరిసై సికింద్రాబాద్‌కు వచ్చిన విషయం గుర్తులేదా అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మె